సాక్షి తిరుపతి

ఆదివారం, 5, మే, 2024

పలమనేరులో సీఎం వైఎస్ జగన్ సభకు హాజరైన అశేష జనసందోహం
(ఇన్‌సెట్)
ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని పిలుపునిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి





విజయోస్తు

ప్రజాసేవే పరమావధిగా నిస్వార్థంగా పనిచేస్తే.. ప్రకృతి సైతం సహకరిస్తుంది. పేదల కడుపు నింపడమే లక్ష్యంగా చిత్తశుద్ధితో కర్తవ్యం నిర్వర్తిస్తే సమస్త దేవగణమే అండగా కదలివస్తుంది. ఇందుకు శనివారం పలమనేరులో జరిగిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభ ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తుంది. మండే ఎండ.. మిట్ట మధ్యాహ్నం.. అధిక ఉష్ణోగ్రతతో తీవ్రమైన ఉక్కపోత.. అభిమాన నేత ప్రసంగం వినేందుకు తరలివచ్చిన అశేష జనసందోహం.. వేసవి తాపంతో తల్లడిల్లిపోతోంది. ఇంతలో సీఎం వైఎస్ జగన్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ రానే వచ్చింది. పలమనేరు గడ్డపై సంక్షేమ ప్రదాత కాలుమోపగానే ఆకాశం మేఘావృతమైంది. జననేతకు విజయోస్తు అంటూ వరుణుడి ఆశీర్వాదం లభించింది. ఒక్కసారిగా కుంభవృష్టి మొదలైంది. వాతావరణం అనూహ్యంగా చల్లబడింది. పలమనేరు పులకించింది.


జగనన్నకు జై అంటున్న భావి పౌరుడు


మా భవిష్యత్‌కు అండ.. ఈ జెండా


చిన్నారి చేతుల్లో కొండంత ధైర్యం..

- సీఎం వైఎస్ జగన్ సభకు పోటెత్తిన ప్రజానీకం
- మండు వేసవిలో కుంభవృష్టితో వరుణుడి ఆశీర్వాదం
- సంక్షేమ ప్రదాతకు అడుగడుగునా అపూర్వ స్వాగతం
- జై జగన్ నినాదాలతో హోరెత్తించిన జనం

సాక్షి, చిత్తూరు : ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పలమనేరులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. పలమనేరు జై జగన్ నినాదాలతో మార్మోగింది. ఈ క్రమంలో ఉదయం నుంచే పెద్దసంఖ్యలో ప్రజలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు పట్టణానికి తరలివచ్చారు. పట్టణంలోని క్లాక్ టవర్ సర్కిల్ వద్ద సభాస్థలికి చేరుకుని తమ అభిమాన నేతను చేసేందుకు పడిగాపులు కాచారు. వేసవి నేపథ్యంలో తీవ్రమైన ఎండ మండుతున్నా లెక్కచేయకుండా నృత్యాలు చేస్తూ జగనన్న రాకకోసం ఎదురుచూశారు.

కిక్కిరిసిన క్లాక్‌టవర్ సర్కిల్

పలమనేరులో కనీవినీ ఎరుగని రీతిలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి సభకు జనం తరలివచ్చారు. కూడలికి అటు ఇటూ రెండు వైపులా రోడ్లపై జనం కిక్కిరిసిపోయారు. ఒక్క సభా ప్రాంగణం వద్దే సుమారు 50 వేలకు పైబడి నిలబడ్డారు. తొక్కిసలాట జరగకుండా పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. సభా ప్రాంగణానికి ఎక్కువ సంఖ్యలో ప్రజలు రాకుండా ఎక్కడికక్కడ ఆపేశారు. దీంతో వెలుపల వీధుల్లో కూడా జనం వేలాదిగా నిలబడిపోవడం కనిపించింది. సీఎం జగన్ మోహన్‌రెడ్డి మధ్యాహ్నం 2.37 గంటలకు ప్రసంగం ప్రారంభించి 3.07 గంటలకు ముగించారు. సరిగ్గా అరగంట సమయం పాటు చిరు జల్లుల మధ్య సీఎం జగన్ ప్రజలనుద్దేశించి మాట్లాడారు. చంద్రబాబు మోసపూరిత వాగ్దానాల్లో ఒక్కొక్కటిగా వివరించారు. టీడీపీ మేనిఫెస్టోలోని డొల్లతనాన్ని ఎండగట్టారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. చంద్రబాబును నమ్మితే చంద్రముఖిని నిద్రలేపినట్టే అని హెచ్చరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తిరుగులేని మెజారిటీతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.


వర్షంలోనే కిక్కిరిసిన జనం నడుమ సభా స్థలికి చేరుకుంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సభ సూపర్ సక్సెస్

పలమనేరులో సీఎం జగన్ సభ సూపర్ సక్సెస్ అయ్యింది. నియోజవర్గంలోని పలమనేరు, పలమనేరు రూరల్, గంగవరం, పెద్దపంజాణి, వి.కోట, బైరెడ్డిపల్లె మండలాల నుంచి ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమన్వయంతో ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప, ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, బైరెడ్డిపల్లె కృష్ణమూర్తి , సూపర్ బజార్ అధ్యక్షుడు సుభాష్ చంద్రబోస్, పలమనేరు నియోజవర్గం మాజీ కో–ఆర్డినేటర్ సీవీ కుమార్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వరుణుడి ఆశీస్సులు

ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బహిరంగ సభను మధ్యాహ్నం నిర్వహించారు. ఆయన పలమనేరుకు రాక ముందు వరకు ఎండ తీవ్రస్థాయిలో ఉంది. అయితే సీఎం జగన్ హెలికాప్టర్ దిగిన మరుక్షణమే వాతావరణం మారిపోయింది. చిరుజల్లులు.. చల్లటి పిల్లగాలులో పలమనేరు పరవశించింది. సీఎం జగన్ ప్రసంగం అరంభించగానే వర్షం ఒక్కసారిగా ఆగిపోయింది. దీంతో సీఎం జగన్ సైతం చిరునవ్వులు చిందిస్తూ.. ''దేవుడి దయతో మండుటెండలో సైతం చక్కటి వర్షం పడింది. మీ చిక్కటి చిరునవ్వుతోపాటు ఈ వర్షం కూడా దేవుడి ఆశీస్సులుగా భావిస్తున్నా..'' అంటూ ఆనందం వ్యక్తం చేశారు. పలమనేరు ప్రజల ప్రేమ, ఆప్యాయత , అనురాగం మరచిపోలేనని చెప్పడంతో ''జయహో జగన్..'' అంటూ జనం విశేషంగా స్పందించారు.

అమ్ముడుబోయే అమర్‌ను నమ్మొద్దు

– ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు రెడ్డెప్ప, వెంకటేగౌడ

పలమనేరు: వైఎస్సార్‌సీపీలో గెలిచి, మంత్రి పదవి కోసం టీడీపీకి అమ్ముడుబోయిన అమరనాథరెడ్డిని నమ్మవద్దని ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప, ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేగౌడ కోరారు. ముఖ్యమంత్రి సభలో వారు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేసిన అమర్ పలమనేరుకు ఒక్క పరిశ్రమనైనా తీసుకువచ్చారా అని ప్రశ్నించారు. ఈ ఐదేళ్లలో తాము 70 శాతం రోడ్లు పూర్తి చేశామని, మిగిలిన పనులను స్వార్థంతో అమర్ అడ్డుకున్నారని మండిపడ్డారు. పల్లెల్లోకి వెళ్లి చూస్తే ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు కనిపిస్తాయని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నాలుగు లక్షలు ఉద్యోగాలిచ్చామని వెల్లడించారు. అమర్ తాను పొందిన పదవులను ఆస్తులు పెంచుకునేందుకు ఉపయోగించుకున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వం ఈ ఐదేళ్లలో ఒక్క పలమనేరు నియోజకవర్గంలోనే సంక్షేమం, అభివృద్ధి పథకాలకు రూ.2,700 కోట్లు ఖర్చుపెట్టిందని వివరించారు. టీడీపీ అభ్యర్థి అమరనాథరెడ్డికి పేదల అభ్యున్నతి పట్టదని, కేవలం తాను, తన బంధువులు అభివృద్ధి మాత్రమే కావాలని విమర్శించారు.


మాట్లాడుతున్న రెడ్డెప్ప, అభివాదం చేస్తున్న వెంకటేగౌడ


ఉప్పొంగిన ఉద్వేగం


ఈల వేస్తూ ఉరకలెత్తిన ఉత్సాహం


జగనన్నా నీ మంచి మనసుకు సెల్యూట్..


నేలను దాటి మిద్దెలెక్కిన అభిమానం


సంక్షేమ సారథి రాకకై..


ఉప్పొంగిన అభిమానం

శ్రీవారి దర్శనానికి 12 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ భారీగా పెరిగింది. క్యూకాంప్లెక్స్‌లో 30 కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు 62,624 మంది స్వామివారిని దర్శించుకోగా 32,638 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.2.96 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 12 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది. గదుల కొరత కారణంగా భక్తులు ఆరుబయటే సేద తీరుతున్నారు.

అవినీతికి కేరాఫ్ అడ్రస్ ఆరణి

- ప్యాకేజ్ స్టార్‌కి రూ.30కోట్లు లంచం ఇచ్చి టికెట్ కొనుగోలు
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ధ్వజం

తిరుపతి మంగళం : అవినీతి, అక్రమాలకు టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు మారుపేరని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ఆరోపించారు. చిత్తూరు మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ పేరుతో వేల కోట్లు దోచుకున్నాడని ధ్వజమెత్తారు. తిరుపతి 5, 6, 7,46 డివిజన్లలో శనివారం కార్పొరేటర్లు కేతం జానకి, కేతం జయచంద్రారెడ్డి, పుల్లూరు అమరనాథ్‌రెడ్డి, అధ్యక్షులు చిమట రమేష్, పందలూరు పెంచులయ్య, పందలూరు ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతోపాటు మేయర్ డాక్టర్ శిరీష ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి మాట్లాడుతూ తిరుపతి పవిత్ర పుణ్యక్షేత్రంలోకి చిత్తూరు రౌడీలు, అరాచకశక్తులను రానిచ్చే ప్రసక్తే లేదన్నారు. 2019 ఎన్నికల్లో జగనన్న దయతో చిత్తూరు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆరణి శ్రీనివాసులు చిత్తూరు ప్రజలకు ఏమీ చేయకపోగా రూ.వేల కోట్లు దోచుకున్నాడన్నారు. చిత్తూరులో ప్రజలకు చిన్నపాటి మేలు చేయని అవినీతిపరుడైన ఆరణి శ్రీనివాసులుకు ఈసారి వైఎస్సార్‌సీపీ నుంచి టికెట్ ఇవ్వలేదన్నారు. దాంతో అవినీతితో సంపాదించిన రూ.30 కోట్లను ప్యాకేజీస్టార్ పవన్‌కళ్యాణ్‌కు లంచంగా ఇచ్చి తిరుపతి కూటమి అభ్యర్థిగా టికెట్ తెచ్చుకున్నాడని ఆరోపించారు. అలాంటి దుర్మార్గున్ని చిత్తూరు ప్రజలు ఛీదరించుకుని తరిమివేస్తే.. తిరుపతి ప్రజలు ఎలా ఆదరిస్తారనుకున్నావ్ శ్రీనివాసులు అని ఆయనను ప్రశ్నించారు. అవినీతి అక్రమాలకు కేరాఫ్ అయిన ఆరణి శ్రీనివాసులు విలువలతో బతికే తమ కుటుంబంపై ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. తిరుపతి ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా తాము కృషి చేస్తున్నామన్నారు. తిరుపతిలో నాయకులే లేనట్లుగా చిత్తూరు నుంచి దిగుమతి చేసుకున్న ఆరణి శ్రీనివాసులకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కలిసి పనిచేయడం బాధగా ఉందన్నారు. ఆరణి శ్రీనివాసులను గెలిపిస్తే తిరుపతిలోని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకు రాజకీయ భవిష్యత్తే ఉండదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల అధ్యక్షులు, పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



భారీ జనసందోహం నడుమ ఎమ్మెల్యే భూమన ఎన్నికల ప్రచారం (ఇన్‌సెట్) కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే, మేయర్

స్వేచ్ఛగా ఓటేయండి


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

రామచంద్రాపురం: ఓటర్లందరూ స్వేచ్ఛగా ఓటేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని వెంకట్రామాపురం, కమ్మపల్లి, కొత్తకండ్రిగ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. హింసాత్మక ఘటనలు, రీపోలింగ్‌కు తావు లేకుండా చూడాలన్నారు.

క్లుప్తంగా

నాడు కబ్జాకోరు.. నేడు కడిగిన ముత్యమా..?

- పచ్చ పత్రికల పక్షపాత కథనాలకు'ఆరణి' సాక్ష్యం



ఆంధ్రజ్యోతిలో ఆరణిపై ప్రచురితమైన వార్తలు ఈనాడులో ఆరణిపై వచ్చిన కథనం

చిత్తూరు అర్బన్: చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు. ఈయనకు భూ బకాసురుడిగా గొప్ప పేరుంది. చిత్తూరు నియోజకవర్గంలో ఆరణి చేసిన భూ కబ్జాలు, అవినీతి అక్రమాలకు అంతే లేదు అంటూ గత ఐదేళ్లుగా ఆంధ్రజ్యోతి, ఈనాడులో కథనాలు ప్రచురించారు. ఈ క్రమంలో ఆరణి శ్రీనివాసులకు వైఎస్సార్‌సీపీ చిత్తూరు టికెట్ నిరాకరించింది. ఆయనేమో వెంటనే జనసేన కండువా కప్పుకుని తిరుపతి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగారు. కూటమిలో చేరగానే పచ్చ పత్రికలకు ఆరణి కడిగిన ముత్యంలా కనిపిస్తున్నారు. ఆరణి అంత మంచి వ్యక్తి మరొకరు లేరంటూ సదరు పత్రికలు ఆకాశానికి ఎత్తేస్తున్నాయి. ఇంతటి మహానుభావుడిని గెలిపించుకోకుంటే తిరుపతి వాసుల ఖర్మ అన్నట్లు కథనాలు వెలువరిస్తున్నాయి. మరి గతంలో ఆరణి శ్రీనివాసులుకు వ్యతిరేకంగా ప్రచురించిన కథనాలకు ఏమని సమాధానమిస్తారో మరి..?!

శ్రీవారి సేవలో కేంద్ర మంత్రి



తిరుమల శ్రీవారి ఆలయం ఎదుట కేంద్ర మంత్రి మహేందర్‌నాథ్ పాండే

తిరుమల: తిరుమల శ్రీవారిని శనివారం కేంద్ర మంత్రి మహేందర్‌నాథ్‌పాండే దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా.. టీటీడీ అధికారులు ఘనంగా లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.

నిన్ను నమ్మం బాబూ!



తొట్టంబేడు : కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



ఏర్పేడు: పార్టీ కండువా వేస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: '14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేశావు. ప్రతి ఎన్నికల్లోనూ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కావు. ఇప్పుడు మేనిఫెస్టో అంటూ మాయ మాటలు చెబుతున్నావు. ఇన్నాళ్లూ నిన్ను నమ్మి ఓట్లేసినందుకు సిగ్గుతో తలదించుకుంటున్నాం. ఇక నిన్ను నమ్మే ప్రసక్తే లేదు బాబూ' అంటూ పలువురు టీడీపీ నేతలు స్పష్టం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో ఉన్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు, నేతల సమక్షంలో పార్టీలో చేరుతున్నారు. పేదల ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలుస్తామని ప్రతినబూనుతున్నారు. ఇందులో భాగంగానే శనివారం శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం, దిగువసాంబయ్యపాళెం గ్రామానికి చెందిన 8 టీడీపీ కుటుంబాలు, వారి అనుచరులు శివారెడ్డి మాతయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దుర్గారెడ్డి, వెంకట్‌రెడ్డి, రాఘవరెడ్డి, మహేష్‌రెడ్డి తదితరులున్నారు. కార్యక్రమంలో నాయకులు వాసునాయుడు, జగదీష్‌రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పుల్లారెడ్డి, వినాయకరెడ్డి, వెంటకరెడ్డి, శంకర్ రెడ్డి, చెంచుమునిరెడ్డి, సుబ్బారెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే.. ఏర్పేడు మండలానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు మోటుపల్లి చంద్రశేఖర్, వారి అనుచరులు వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో మస్తాన్, ఈశ్వర్, బాలకృష్ణ, జయముని పాల్గొన్నారు. రేణిగుంట మండలం కరకంబాడి దళితవాడకు చెందిన 20 టీడీపీ కుటుంబాలు, వారి అనుచరులు వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో పరంధామయ్య, మోహన్, వెంకటరామయ్య, మధు, సురేష్, మురగేశ్, సుధాకర్, మనోజ్ తదితరులు ఉన్నారు. వీరందరికీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

ఏర్పేడు : మండలంలోని మర్రిమంద గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకుడు మోటుపల్లి చంద్రశేఖర్, ఆయన అనుచరులు చంద్ర తదితరులు పది మంది ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, ఎంపీటీసీ నాగరాజురెడ్డి, సర్పంచ్ జయముని, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, పరమాల చంద్రశేఖర్, సుధీర్‌కుమార్, మస్తాన్, ఈశ్వర్, గోపీరాయల్, బాలకృష్ణ, మణి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి 20 కుటుంబాలు

వెంకటగిరి రూరల్ : వెంకటగిరి పట్టణంలోని 8వ వార్డు పెరియవరానికి చెందిన 20 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి కండువాలు కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సేతరాసి బాలయ్య, నాయకులు అరవ అనీల్, కామాక్షి, రమ, మల్లీశ్వరి, సురేష్, శేఖర్, కుమార్, దమోదర్, సుబ్రమణ్యంనాయుడు పాల్గొన్నారు.



వెంకటగిరి : మస్తాన్‌యాదవ్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కుటుంబాలు



వెంకటగిరి : వైఎస్సార్‌సీపీలో చేరిన పెరియవరం టీడీపీ నేతలతో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



రేణిగుంట: వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు



వెంకటగిరి : తాళ్లూరు వెంకటరత్నంను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న బొలిగర్ల



ఏర్పేడు: కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నేతలు

వెంకటగిరి రూరల్ : వెంకటగిరి నియోజకవర్గంలోని పెట్లూరు, తీర్థంపాడు, గులించర్ల, పెనుబర్తి గ్రామాలకు చెందిన టీడీపీ కుటుంబాల వారు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి వైఎస్సార్‌సీపీ నేత బొలిగర్ల మస్తాన్‌యాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే వెంకటగిరి పట్టణంలోని 15వ వార్డుకు చెందిన తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి తాళ్లూరు వెంకటరత్నం (టీవీఆర్), మరికొందరు బొలిగర్ల మస్తాన్‌యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేస్తామని చెప్పారు. మార్పు సంస్థ అధ్యక్షులు చిగురుపాటి పవన్, మేక పెంచలయ్య, ఏకాల పాండు, సురేష్, విజయ్, బాలకృష్ణయ్య పాల్గొన్నారు.

రణధీరపురంలో భారీగా చేరికలు



తిరుపతి రూరల్ : టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గంలో ఫ్యాన్ హోరు ఫుల్ జోష్‌లో దూసుకెళ్తోంది. తాజాగా రణధీరపురం పంచాయతీలో టీడీపీ నుంచి మాజీ ఎక్స్ వార్డ్ మెంబర్ పీ.రవి, వరదయ్యవిటల్, ప్రసాద్, మెఘునాథం, రవి, సహదేవ, భూపతి, అమిర్‌బాషా, సూర్య, రమేష్, ఢిల్లీబాబు, లోకేష్, విష్ణు, విజయ్ కుమార్, లక్ష్మయ్య, బాలాజీ, వెంకటేష్, దేవేంద్ర, సాయి, చందు, దినేష్, భాను, శ్రీనివాసులు, జయమ్మ, సరస్వతి, దివ్య, రేఖ, ప్రసాద్, రవి, వనజాక్షి వైఎస్సార్‌సీపీలో చేరారు. తుమ్మలగుంట నివాసం వద్ద తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమక్షంలో వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువాలు కప్పి మోహిత్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రణధీర్‌పురం పంచాయతీ ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణ, పంచాయతీ పార్టీ అధ్యక్షులు రజాక్, ఎంపీటీసీ లక్ష్మయ్య, ఉప సర్పంచ్ మల్లెమొగ్గల ఉమాపతి పాల్గొన్నారు.

సమర్థవంతంగా ఎన్నికలు



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

తిరుపతి అర్బన్: సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించడానికి అంతా సమిష్టిగా పనిచేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్‌లో తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ సప్లిమెంటరీ బ్యాలెట్ యూనిట్‌ల మొదటి ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గానికి పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య మేరకు అవసరమైన అదనపు 2,566 సప్లిమెంటరీ బ్యాలెట్ యూనిట్‌ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియతోపాటు తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఈవీఎం సెకండ్ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించామని వెల్లడించారు. అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు ఉజ్వల్‌కుమార్‌ఘోష్, కే.జ్యోతి, డీఆర్‌ఓ పెంచలకిషోర్, ఎలక్షన్ సెల్ పర్యవేక్షకులు చంద్రశేఖర్, పవన్‌కుమార్, రాజకీయ పార్టీల అభ్యర్థులు, వారి ప్రతినిధులు పాల్గొన్నారు.

టీటీడీకి లారీ వితరణ



వాహనాన్ని విరాళంగా అందజేస్తున్న దాతలు

తిరుమల: తిరుమల శ్రీవారికి శనివారం ఒక లారీ విరాళంగా అందింది. చెన్నైకి చెందిన అశోక్ లేలాండ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రెసిడెంట్ సంజీవ్‌కుమార్ రూ.31.31 లక్షల విలువైన లారీని కానుకగా అందజేశారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట కొత్త వాహనానికి పూజలు నిర్వహించి, తాళాలను ఈవో ఏవీ ధర్మారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రవాణా విభాగం జీఎం శేషారెడ్డి, తిరుమల డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

విపక్షాల భూకుట్ర

- రూ.100 స్టాంప్ పేపర్‌పై సీఎం జగన్ బొమ్మతో మార్ఫింగ్
- నిబంధలనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోండి
- వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ నేతల డిమాండ్



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు దొరబాబు

తిరుపతి కల్చరల్: సంక్షేమ పాలనతో అశేష ప్రజాదరణ పొంది, మరోసారి భారీ మెజారిటీతో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కానున్న నేపథ్యంలో విపక్షాలు భారీ కుట్ర పన్నినట్లు వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ విభాగం నేతలు స్పష్టం చేశారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు దొరబాబు, తిరుపతి నియోజకవర్గ అధ్యక్షుడు కొత్తపల్లి విజయ్‌కుమార్ మాట్లాడుతూ అభూత కల్పనతో లేనివి ఉన్నట్టు, ఉన్నది లేనట్టుగా భ్రమింపజేస్తూ ప్రజలను వంచిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రధానంగా రూ.100 నాన్ జుడీషియల్ స్టాంపు పేపర్‌పై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఫొటో మార్ఫింగ్ చేసి రాజ్యాంగాన్ని, చట్టాలను అపహాస్యం చేశారని తెలిపారు. ఇది చట్టరీత్యా నేరమని, ఎన్నికల నిబంధనలకు విరుద్ధమన్నారు. ఎన్నికల అధికారులు, పోలీసు అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి సోషల్ మీడియాలో తప్పుడు పత్రాలతో ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్టాంపు రిజిస్ట్రేషన్ అధికారులు సైతం తక్షణం స్పందించి, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారానికి పాల్పడిన వ్యక్తులను గుర్తించి శిక్షించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ లీగల్ విభాగం నేతలు మోహన్‌రెడ్డి, సోము, వేణు, రాజశేఖర్ పాల్గొన్నారు.

అయోధ్యకాండ అఖండ పారాయణం రేపు

తిరుమల: లోకకల్యాణం కోసం శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమలలోని నాదనీరాజనం వేదికపై మే 6వ తేదీన 10వ విడత అయోధ్యకాండ అఖండ పారాయణం జరగనుంది. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు జరగనున్న ఈ కార్యక్రమాన్ని ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. అయోధ్య కాండలోని 35 నుంచి 39వ సర్గ వరకు మొత్తం ఐదు సర్గల్లో 164 శ్లోకాలు, యోగవాశిష్టం, ధన్వంతరి మహామంత్రంలోని 25 శ్లోకాలు కలిపి మొత్తం 189 శ్లోకాలను పారాయణం చేస్తారు.

వైభవంగా శ్రీవారి కల్యాణం

రాపూరు : మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పెంచలకోనలో శనివారం పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి, ఆదిలక్ష్మీదేవి, చెంచులక్ష్మీదేవి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ఉత్సవమూర్తులను కల్యాణ మండపంలో కొలువుదీర్చి శోభాయమానంగా అలంకరించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణలతో కల్యాణం నిర్వహించారు. సాయంత్రం ఊంజల్ సేవ చేశారు.